విమానంలో ఉగ్రవాదులని బెదిరింపులు

కొలంబో: చెన్నై నుంచి బయల్దేరిన విమానంలో లష్కరే తాయిబా ఉగ్రవాదులు ఉన్నారని బెదిరింపులు రావడంతో, ఆ విమానాన్ని కొలంబోలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ విమానంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు లేనట్లు నిర్ధారించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. 17/2025
తేది: 02-05-2025
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
PUB/0495

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps. gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చు ను. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడ వని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదిన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps. gov.in**లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
90245031	స్టెయిన్‌లెస్ స్టీల్ షీట్ IRSM-44-97
45255003	లెడ్ యాసిడ్ స్టార్టర్ బ్యాటరీస్
33251415	ప్రైమరీ స్ప్రింగ్ (ఇన్నర్)
38252181	అడాప్టర్ (న్యారో జా) క్లాస్ 'E'6x11
38251640	ఫ్లైట్ స్టాక్ కొరకు బ్రేక్ సిలిండర్ 355 ఎంఎం
33251189	స్టాండర్డైజ్డ్ బ్రేక్ డిస్క్
38251636	అడాప్టర్‌తో డిస్ట్రిబ్యూటర్ వాల్వ్
38252391	BMBS కొరకు ప్రైమరీ బ్రేక్ బీమ్
38251014	నాన్-ట్రాన్సిషన్ CBC కొరకు నక్కల్

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు
21-05-2025న క్ర.సం.01, 22-05-2025న క్ర.సం.02, 26-05-2025న క్ర.సం. 03, 28-05-2025 న క్ర.సం. 04 & 05, 29-05-2025న క్ర.సం.06, 02-06-2025న క్ర.సం.07, 04-06-2025న క్ర.సం.08 & 09

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **50 లక్షల** కంటే ఎక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

టెండరు ప్రకటన నం. LGD/L/02/2025-26/OT, తేది: 01.05.2025
PUB/0496

టెండరు నం. LGD/L/02/2025-26/OT-E-Tender- ముగింపు తేది: 22.05.2025న 15.00 గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy. CEE/LGDS వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్ /రివైజ్డ్ బిడ్డను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించ బడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

కాంట్రాక్టర్లు బయానా (బిడ్ సెక్యూరిటీ) నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదులో గానీ లేదా భారతదేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయుట లేదా టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా చెల్లింపులు చేయుటకు అనుమతించ బడతారు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం-VI ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు గడువు దాటి 60 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటులో ఉండాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్స్ దాఖలు గడువు 5 పని రోజులలోగా టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన ప్రకారం నామినేట్ చేయబడిన అధికారికి స్వయంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో బి.జి. స్కాన్ చేసిన కాపీ దాఖలు చేయనట్లయితే మరియు/ లేదా నిర్దిష్ట కాల వ్యవధిలోగా ఒరిజినల్ బి.జి. దాఖలు చేయనట్లయితే బిడ్ వెంటనే తిరస్కరణకు దారి తీస్తుంది.

క్ర.సం.: 1, **టెండరు నంబర్:** LGD/L/02/2025-26/OT. **పని వివరణ:** క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ వద్ద ఎసి కోచ్‌ల 100 వి.ఎ ఇన్వర్టర్ కమ్ బెర్త్ రీడింగ్ లైట్లు మరమ్మతులు మరియు రీకండిషనింగ్. **ప్రకటిత విలువ:** రూ. 31,59,450/- (ముప్పై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే) **బిడ్ సెక్యూరిటీ:** రూ. 63,200/-, **పూర్తి చేయు కాలం:** అంగీకార లేఖ జారీ తేదీ నుండి 24 నెలలు, **ముగింపు తేది:** 22-05-2025న 15.00గం.

1.వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

2. **టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం:** డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

టెండరు నం. C_SG-36_553 & 554
తేది: 30.04.2025
PUB/0498

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 21.05.2025న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01, **టెండరు నం.** C_SG_36_553, తేది: 30-04-2025. **పని పేరు:** ఫెన్సింగ్ మరియు స్టోన్ పిచ్చింగ్ ద్వారా లొకేషన్స్‌కు యాక్సెస్ మెరుగుపరచుట ద్వారా పాయింట్స్ ట్రాక్స్, లొకేషన్ బాక్సెస్‌ను గమనించుట ద్వారా సికింద్రాబాద్ లో సిగ్నలింగ్ అసెట్స్ నిర్వహణ మరియు రిలిఎబిలిటిలో మెరుగుదలలు. (11.05.33.24.3.54.009) **సుమారు విలువ:** రూ. 2,61,73,216.20, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 2,80,900/- **అలోకేషన్:** RRSK-3300

క్ర.సం.02, **టెండరు నం.** C_SG_36_554, తేది: 30-04-2025. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్‌లో డేటా లాగర్ సిస్టమ్ (సర్వీసులు, CMUs, FEP) స్థాయి పెంపుదల. IRPSM-11.05.33.24.3.54.009 (PH-3300/UMB /2024-25).**సుమారు విలువ:** రూ. 4,75,20,025.29, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 3,87,600/- **అలోకేషన్:** RRSK-3300

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.
* **IRSGCC-2022** ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీ చేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/CO-ORD/ సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0497

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1. **NIT No: C/E.29/TRD/ SC/09/ 2025-26,** పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 09/ 2025-26, తేది: 29-04-2025. సికింద్రాబాద్ డివిజన్: KI-BPQ సెక్షన్‌లో NICCO తయారీ కాంటాక్ట్ వైర్ రిప్లేస్‌మెంట్. వివరాలు:
అంచనా వ్యయం: రూ. 81,55,980.12, పూర్తి చేయు కాలం: 180 రోజులు, **ముగింపు తేది:** 27-05-2025న, 15.00 గం.

క్ర.సం.2. **NIT No: C/E.29/TRD/ SC/10/ 2025-26,** పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 10/ 2025-26, తేది: 29-04-2025. సికింద్రాబాద్ డివిజన్: KZJ-WD సెక్షన్‌లో NICCO తయారీ కాంటాక్ట్ వైర్ రిప్లేస్‌మెంట్. వివరాలు:
అంచనా వ్యయం: రూ. 1,73,87,302.3, పూర్తి చేయు కాలం: 180 రోజులు, **ముగింపు తేది:** 27-05-2025న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు..

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్
A0619

టెండర్ నోటీస్ నం.34 to 35_DRM_W_HYB_25
తేది: 01-05-2025
PUB/0499

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 23-05-2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.34 DRM W HYB 25, **పని పేరు:** SC-MUE సెక్షన్: సెస్ రిపేర్ మరియు టో బ్యాంక్స్ కొరకు ADEN/ నిజామాబాద్ మరియు ADEN/మేడ్చల్ సబ్ డివిజన్స్ పరిధిలో TFTR మట్టిపని. **సమారు విలువ:** రూ. 14,53,09,865/-, **బయానా:** రూ.8,76,600/-

టెండర్ నం.35 DRM W HYB 25, **పని పేరు:** SC-DHNE సెక్షన్: 1) TFTR-12.02 Km, 2) సెస్ రిపేర్స్-192000 Cum) పనులకు సంబంధించి సికింద్రాబాద్ మరియు జోన్ స్టేషన్ల మధ్య ప్రతిపాదిత టో బ్యాంక్ మరియు సెస్ వెడల్పు చేయుట/ మరమ్మతులు. **సమారు విలువ:**రూ. 9,20,87,116/-, **బయానా:** రూ.6,10,400/-

Sr.DEN/Co-ord/ హైదరాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB/0505

No. Y/C.E-Auction/HYB/14/2024. తేది: 29-04-2025.

కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టుల కొరకు హైదరాబాద్ డివిజన్ ఇ-వేలాన్ని అమలు చేసింది. ఇ-వేలం వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర. సం.	కేటగిరి	క్యాటలాగ్ నెం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1.	పార్శిల్	HYB-పార్శిల్స్ SLR	ట్రెయిన్ నం.1) 16353 (RSLR-1, FSLR-2), 2) 17652 (FSLR-1), 3) 17603 (FSLR-1), 4) 22715 (FSLR-1), 5) 17653 (FSLR-1), 6) 19714 (FSLR-1).	12-05-2025	15:00	16:30
2.	పార్శిల్	HYB-పార్శిల్స్ SLR	ట్రెయిన్ నం. 1) 17603 (RSLR-1)	15-05-2025	11:30	12:00

A0632 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.

ఆదివాసీలపై హింసను ఆపాలి

ఆదివాసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు పోచయ్య



ఖైరతాబాద్, మే 3: ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న హింసను వెంటనే ఆపేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) వ్యవస్థాపకుడు బుర్స పోచయ్య డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేత పేరుతో అమాయక ఆదివాసీ గిరిజనులను బలిచేస్తున్నదని ఆరోపించారు. అటవీ ప్రాంతంలో విలువైన ఖనిజాలు, నిక్షేపాలను దోచుకోవడానికే కేంద్రం ఈ చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. శాంతిచర్చల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లంబాడీ, సుగాలీ, గోరుబంజారా, గోరుమాటీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరారు. ఆదివాసీలకు స్వేచ్ఛా, స్వతంత్రాలతో జీవించే వీలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్నాక విజయ్, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, పాపారావు, అర్జున్‌కుమార్, వెంకన్న, ప్రవీణ్‌కుమార్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీబీ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్

2017-18 సిరీస్ 1 గోల్డ్ బాండ్ల తుది ధరను ప్రకటించిన ఆర్బీఐ

221 శాతం రాబడులను పంచుతున్న పెట్టుబడులు

అప్పట్లో రూ.లక్ష పెట్టి కొన్నవారికి ఇప్పుడు చేతికందేది రూ.3 లక్షలపైనే

బాండ్ల విమోచనానికి ఆఖరు తేదీ ఈ నెల 9

న్యూఢిల్లీ, మే 3: గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్ తగిలింది. ఎనిమిదేండ్ల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నిజంగానే సువర్ణావకాశం వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2017-18 సిరీస్ 1 ఎస్‌జీబీల కోసం తుది ధరను తాజాగా ప్రకటించింది. దీంతో వీటిని కొన్నవారికి ఏకంగా 221 శాతానికిపైగా లాభాలు దక్కుతున్నాయి.

ఇదీ సంగతి..

2017 మే నెలలో ఎస్‌జీబీ 2017-18 సిరీస్ 1 వచ్చింది. అప్పుడు గ్రాము ధరను రూ.2,951గా నిర్ణయించి ఆర్బీఐ బాండ్లను విక్రయించింది. ఆన్‌లైన్‌లో కొన్నవారికైతే మరో రూ.50 రాయితీ కూడా ఇచ్చింది. దీంతో వీరందరికి రూ.2,901కే లభించాయి. అయితే ఈ బాండ్ల కాలవ్యవధి 8 ఏండ్లు పూర్తవడంతో ప్రస్తుతం ఇవి మెచ్యూరిటీకి వచ్చాయి. దీంతో ఆర్బీఐ గ్రాము బంగారం ధరను రూ.9,486గా నిర్ణయించింది. ఫలితంగా నాడు కొన్న ధరతో చూస్తే ఒక్క గ్రాముపై మదుపరులకు రూ.6,535 లాభం దక్కుతున్నది. ఆన్‌లైన్‌లో కొన్నవారికి రూ.6,585 రాబడి వస్తున్నది. ఇది 221 శాతానికిపైగా లాభాలను సూచిస్తున్నది. వార్షిక వడ్డీ 2.5 శాతం ఆదాయాన్నీ కలుపుకొంటే లాభాలు మరింతగా పెరుగుతున్నాయి. ఇంకా చెప్పాలంటే అప్పట్లో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినవారికి ఇప్పుడు రూ.3 లక్షలకుపైగానే చేతికొస్తున్నాయి. బంగారం ధరలు పరుగులు పెడుతుండటంతో మదుపరులకు పెద్ద ఎత్తున లాభాలు వస్తున్నాయి. గత నెల 22న మునుపెన్నడూ లేనివిధంగా లక్ష రూపాయల మార్కును దాటి తులం రూ.1,01,600 పలికిన విషయం తెలిసిందే. ఇది గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించింది.

ధరల నిర్ణయం ఇలా..

ఎస్‌జీబీ 2017-18 సిరీస్ 1 విమోచనానికి ఈ నెల 9 ఆఖరు తేదీ. దీంతో గత నెల 28-ఈ నెల 2 తేదీల (సోమవారం-శుక్రవారం) మధ్యగల వారాన్ని ధరల నిర్ణయానికి ప్రాతిపదికగా ఆర్బీఐ తీసుకున్నది. ఎప్పుడైనా సరే విమోచనానికి ఆఖరు తేదీ (మే 9)ని నిర్ణయించిన వారాని (ఈసారి మే 5-9)కి ముందున్న వారాన్ని ధర ప్రకటనకు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలోనే గడిచిన వారం (ఏప్రిల్ 28-మే 2)లో భారతీయ బులియన్, జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) గోల్డ్‌కుగాను ప్రకటించిన ధరల్లో చివరి మూడు రోజుల ధరల సాధారణ సగటు ఆధారంగా ధరను నిర్ణయించారు. మే 1 సెలవు దినం కావడంతో ఏప్రిల్ 29, 30, మే 2 తేదీల ధరల సగటును చూసి రూ.9,486గా ప్రకటించారు. బాండ్లను జారీ చేసేటప్పుడు కూడా ఇదే ప్రాతిపదికన ధరను నిర్ణయించి ఆర్బీఐ వాటిని అమ్మకానికి పెడుతుంది. ఇక ఎస్‌జీబీల్లో పెట్టుబడులపై పొందే లాభాలకు పన్ను మినహాయింపు వర్తిస్తుంది.

ఎదురుకాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మృతి

- **యోగేశ్‌పై 8 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించిన అధికారులు**

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 3 : ఆపరేషన్ 'కగార్'లో స్వల్ప విరామం తర్వాత భద్రతాదళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మృతిచెందాడు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లాలో శనివారం చోటుచేసుకుంది. గరియాబంద్ జిల్లా జుగాడ్ పోలీస్‌స్టేషన్ పరిధి మోటీపాని సమీప అటవీ ప్రాంతంలో భద్రతాదళాలు యాంటీ నక్సల్స్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు జవాన్లపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులు చేపట్టారు. దీంతో మావోయిస్టు పార్టీకి చెందిన మోస్ట్ వాంటెడ్, డివిజన్ కమిటీ మెంబర్ ఐతు అలియాస్ యోగేశ్ కోర్సా మృతి చెందినట్టు పోలీస్ అధికారులు భావిస్తున్నారు. యోగేశ్‌పై రూ.8 లక్షల రివార్డు ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి మావోయిస్టు మృతదేహంతోపాటు వారికి చెందిన ఆయుధ, వస్తు, సామగ్రిని జవాన్లు స్వాధీనంచేసుకున్నారు. కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్ 'కగార్'లో భాగంగా వారంరోజుల క్రితం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు సహా ఆరుగురు మృతిచెందిన విషయం విదితమే. మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలే టార్గెట్‌గా ఆపరేషన్ 'కగార్' దూసుకుపోతున్నట్టు తెలుస్తున్నది.

మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక శాంతి ర్యాలీ

చిక్కడపల్లి, మే 3: ఖనిజ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్‌ను కేంద్రం చేపడుతున్నదని పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆరోపించింది. పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఆదివాసీల హననాన్ని ఆపాలి, మావోయిస్టులతో చర్చలు జరపాలని శనివారం సుందరయ్యపార్కు నుంచి ఇందిరాపార్కు వరకు శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, అరుణోదయ విమలక్క, వేదిక కన్వీనర్ సాంబమూర్తి, బీసీ కే రాష్ట్ర అధ్యక్షుడు జీ శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య విస్తరించి ఉన్న దండకారణ్యంలోని సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు దశాబ్దాలుగా ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలన్నారు..

ఫ్యూచర్ సిటీలో 'ఈ-సిటీ'

- **రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ సిటీ(ఈ-సిటీ)ని ఏర్పాటు చేయబోతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. టెలికాం ఉత్పత్తుల తయారీ సంస్థలైన సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) సంయుక్తంగా రాష్ట్రంలో రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ సందర్భంగా ఆ సంస్థల ప్రతినిధులతో మంత్రి శనివారం సచివాలయంలో సమావేశమై... ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు.

160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

- **సింగరేణి సీఎండీ బలరామ్**

హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ సంస్థ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది తొలి మూడు నెలలు ఉత్పత్తికి అత్యంత అనుకూలంకావడంతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజుకు 1,200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓబీ) ను తొలగించాలని అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నెలలో 5.66 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయగా, ఈసారికిగాను 5.81 మిలియన్ టన్నులు (2.7శాతం వృద్ధి) నమోదుచేశామన్నారు. మహిళా ఉద్యోగులను పెంచేందుకు ఓపెన్‌కాస్టు, భూగర్భగనిని వారికి కేటాయించి, ఒక షిఫ్టును వారితోనే నడపాలని ఆయన సూచించారు.

ఎస్బీఐలో 18 వేల ఉద్యోగాలు

బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి

న్యూఢిల్లీ, మే 3: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 వేల మంది సిబ్బందిని నియమించుకోనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 18 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, వీరిలో 13,400 మంది క్లరికల్ కాగా, మరో 3 వేల మంది ప్రొబెషనరీ ఆఫీసర్లు, 1,600 మంది స్పెషలిస్ట్ ఆఫీసర్ స్థాయి సిబ్బందని పేర్కొన్నారు. ఈ నూతన ఆర్థిక సంవత్సరంలోనూ నికర వడ్డీ మార్జిన్లు మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని, రిజర్వు బ్యాంక్ ఇటీవల తగ్గించిన వడ్డీరేట్లే కారణమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 10 శాతం తగ్గి రూ.18,643 కోట్లకు పరిమితమవగా, ఆదాయం రూ.1,43,876 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించింది.

విద్యార్థుల చూపు.. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల వైపు

- **ఫలితమిస్తున్న గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంస్కరణలు**
- **ఏటేటా గణనీయంగా పెరుగుతున్న విద్యార్థుల ప్రవేశాలు**
- **తాజాగా 28 కాలేజీల్లో ఏఈడీపీ ప్రారంభం**

హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ): ఉన్నత విద్యలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు, సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఏటేటా డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నా యి. 'దోస్త్' ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలోని 136 కళాశాలల్లో గణనీయంగా పెరుగుదల కనిపిస్తున్నదని ఉన్నత విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. 2018-19లో 28,035 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, 2023-24 విద్యాసంవత్సరానికి 50, 477కు పెరిగాయి. అంటే ఏడేండ్లలో 22,442 మంది(80% వృద్ధి) ప్రవేశాలు పొందడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.

సీబీసీఎస్‌తో భారీగా పెరిగిన సంఖ్య..

2019లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)ను అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ఏకంగా ఒకే ఏడాదిలో 14,250 అడ్మిషన్లు పెరిగాయి. ఆ తర్వాత సైతం గణనీయ వృద్ధి నమోదవుతూ వస్తున్నది. తాజాగా 2024-25 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని 28 డిగ్రీ కాలేజీల్లో ఐటీల తరహాలో అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏబీఈడీ)ని అమలు చేయాలని నిర్ణయించారు. డిగ్రీ పూర్తిచేసిన వెంటనే ఉపా ధి అవకాశాలు మెరుగవుతాయని విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివేందుకు ఆసక్తిచూపుతారని విశ్లేషిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉన్నతా ధికారుల ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు చదువు కొనసాగిస్తున్న సమయంలోనే కోర్సులకు సంబంధించి నైపుణ్యాలపై సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు. బీకాం(బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఆపరేషన్స్), బీఎస్సీ డిజిటల్/ఇండస్ట్రియల్ ఎలాక్ట్రానిక్స్, బీఎస్సీ (మార్కెటింగ్ అండ్ సేల్స్), బీఎస్సీ(ఫార్మాస్యూటికల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ), బీబీఏ (కాంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్) కోర్సుల్లో ఈ అవకాశం కల్పించారు.

పోలీసులు ప్రజల అభిమానం పొందాలి

ఎస్‌హెచ్‌వోల సమావేశంలో డీజీపీ జితేందర్

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ) : అమెరికాతోపాటు మరికొన్ని దేశాల ప్రజలు పోలీసులను మిత్రులుగా భావిస్తారని, అదేస్థాయిలో తెలంగాణ పోలీసులు ప్రజల అభిమానం పొందాలని డీజీపీ జితేందర్ సూచించారు. శనివారం డీజీపీ కార్యాలయంలో ఎస్‌హెచ్‌వోలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ప్రజలకు సరైన న్యాయం చేసినప్పుడే పోలీసులకు మంచి పేరుతోపాటు వారి హృదయాల్లో నిలిచిపోతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలకు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ ప్రాంతాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో తమ శక్తిసామర్థ్యాలను చాటుకునే అవకాశం మనకు వచ్చిందని, ఆ దిశగా పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించారు. పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. శాంతిభద్రతల అడిషనల్ డీజీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ.. కొన్ని మహిళా సంస్థలు మిస్ వరల్డ్ పోటీలను వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటనలు వస్తున్నాయని, వాటిని గమనించి కంటెస్టెంట్లకు భద్రత కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల ఏఐజీ రమణకుమార్, డీఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఉద్యోగుల

సమ్మె సైరన్!

- **ఎస్‌ఆర్‌డీఎస్ ఉద్యోగ జేఏసీ హెచ్చరిక**

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ఉపాధి హామీ పథకంలో పనిచేసే సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్(ఎస్‌ఆర్‌డీఎస్) ఉద్యోగులు సమ్మెకు సిద్ధవుతున్నారు. పేస్కేల్ అమలు చేయకపోవడం, 4నెలల వేతనాలను కాంగ్రెస్ సర్కారు పెండింగ్‌లో పెట్టడంపై భగ్గుమంటున్నారు. ఏడాదిగా 12, 500మంది ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు 3-4 నెలలు ఆలస్యంగా వస్తున్నాయని తెలిపారు. వచ్చే కొద్దిపాటి వేతనం కూడా సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. మేడే సందర్భంగా కలెక్టర్లకు, ఇతర అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని, 2,3 తేదీల్లో పెన్‌డౌన్ ద్వారా నిరసన తెలిపామని వెల్లడించారు. నేడు, రేపు మంత్రులకు వినతిపత్రాలు ఇస్తామని జేఏసీ నేతలు చెప్పారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల20 తర్వాత సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.

'మిస్ వరల్డ్ పోటీలకు ఇబ్బందులు కలగొద్దు'

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ఈనెల 10 నుంచి జరిగే 'మిస్ వరల్డ్-2025' అందాల పోటీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కోరారు. మిస్‌వరల్డ్ పోటీలపై శనివారం ఆయన రాష్ట్ర సచివాలయం నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

తండ్రిగదిలోకి భార్యను పంపాడు!

- ***భార్య నగ్న వీడియోలు తీసిన భర్త***
- ***నెట్‌లో అప్‌లోడ్ చేస్తానని బెదిరింపు***
- ***తన తండ్రి కోరిక తీర్చాలంటూ భార్యకు నిత్యం తీవ్ర వేధింపులు***
- ***కోడలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డ దుర్మార్గపు మామ***
- ***తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన బాధిత యువతి***

వెంగళరావునగర్, మే 3: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం చేస్తున్నానంటూ మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్న ఓ యువకుడు.. భార్యను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్న ఉదంతం హైదరాబాద్ మధురానగర్‌లో వెలుగుచూసింది. ఈ మేరకు యువతి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ జవహర్‌నగర్‌కు చెందిన వైద్యురాలైన యువతి (25)ని ఏడాదిన్నర క్రితం ఎల్లారెడ్డిగూడ ఆర్‌బీఐ క్వార్టర్స్ సమీపంలో నివాసం ఉండే యువకుడికి ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు. తాను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నానంటూ పెళ్లికి ముందు యువకుడు నమ్మబలికాడు. పెళ్లైన కొన్నాళ్లకు భర్తకు ఉద్యోగం లేదని తెలిసినా సదరు యువతి సర్దుకుపోయింది. వీరికి ఓ పాప పుట్టింది. ఆడపిల్లను కన్నావంటూ ఆ యువతిని భర్త చిత్రహింసలకు గురిచేశాడు. క్రమంగా భర్తలోని శాడిస్టు బయటకొచ్చాడు. భార్య బాత్రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు వీడియోలు తీశాడు. ఆ వీడియోలను అతడి తండ్రికి కూడా చూపించేవాడు. కొడుకు అండ చూసుకుని ఆ తండ్రి కూడా యువతిపై పలుసార్లు లైంగిక దా డికి యత్నించాడు. మళ్లీ శనివారం తన తండ్రి గదిలోకి భార్యను పంపగా, అఘాయిత్యానికి యత్నించిన మామతో తీవ్రంగా ప్రతిఘటించిన ఆ యువతి అక్కడి నుంచి పరారై పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సదరు యువకుడు చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కాదని, పోర్న్‌సైట్లలో యువతుల వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలు అప్‌లోడ్ చేయడమే అతడి పని అని ఫిర్యాదులో పేర్కొంది.

మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం బంజారాహిల్స్ ఎమ్మెల్యేకాలనీలోని బీఆర్‌ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో నిర్వహించారు. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పురుషోత్తమ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జూన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలపై చర్చించారు. సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఐఆర్‌ఎస్ ఆఫీసర్ మంగపతి, రిటైర్డ్ జేసీ ఎర్రా నాగేంద్రబాబుతో కమిటీని ఏర్పాటు చేశారు. వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు లవంగాల అనిల్, ఊసా రఘును ఏకగ్రీవంగా నియమించారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సంఘం బాధ్యులు సుంకరి బాలకిషన్‌రావు, వీరమళ్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల

"మెగాస్టార్ చిరంజీవి" నటించిన అలనాటి మేటి క్లాసిక్ చిత్రం "జగదేక వీరుడు అతిలోక సుందరి" మరల మీ ముందుకు



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని డీలక్స్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 8.00AM
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | లక్ష్మీకళ - మూసాపేట్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 8.00AM | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 8.00AM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00AM | విమల్ ఎ/సి - బాలానగర్ 8.00AM
శ్రీరాములు - మూసాపేట్ 8.00AM | ఇంద్రానాగేంద్ర - కర్మన్‌ఘాట్ 8.00AM

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | టివిఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ప్లైమాల్ - సనత్‌నగర్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | | GLOBAL CINEMAS RELEASE
మంత్రామాల్ - అత్తాపూర్ | |